www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 13 ఏప్రిల్ 2025

క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు అన్నారు. ఎస్.యానాం ఆంధ్ర గోవా బీచ్ లో ఏపి జర్నలిస్టుల స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ మెమోరియల్ బీచ్ వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన 9 జట్ల సభ్యులను రమణబాబు, నాయకులు పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిజర్నలిస్టుల స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓటులుం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ వాలీబాల్ క్రీడాకారులతో నాయకులు

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు
- కామ్రేడ్ ఈ.బాలానందన్ శతజయంతి సందర్భంగా ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల నాయకత్వ వర్క్‌షాప్

ప్రజాశక్తి - అమలాపురం

ప్రస్తుతం పాలకవర్గాలు కార్పొరేట్లకు అనుకూలమైనటు వంటి విధానాలు అనుసరిస్తున్నారని, ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు అన్నారు. సిఐటియు పూర్వ జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ ఈ.బాలానందన్ శతజయంతి సందర్భంగా ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల నాయకత్వ వర్క్ షాప్ ఈ నెల 12, 13 తేదీల్లో స్థానిక యుటిఎఫ్ హోమ్‌లో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం బాలానంద్ జయంతి సందర్భంగా ప్రారంభ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామ్రేడ్ కె.రాయ్ అధ్యక్షత వహించగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు, సిఐటియు ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు జి.బేబీరాణి, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు డిఎన్‌విడి.ప్రసాద్, వెంకట్, శేషబాబ్జీ, సుందరబాబు, పవన్, జి.దుర్గాప్రసాద్, నూకల బలరామ్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రఖ్యాత కార్మిక నేత, అఖిల భారత మాజీ అధ్యక్షులు అయిన కామ్రేడ్ ఈ.బాలానందన్ శతజయంతి సంవత్సరం ఇదన్నారు.

వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు

వర్క్‌షాప్ పాల్గొన్న ముఖ్యనాయకులు

జూన్ 16, 2026 వరకు కామ్రేడ్ బాలానందన్ శతజయంతిని జరపాలని సిఐటియు ఆల్ ఇండియా జనరల్ కౌన్సిల్ సమావేశం పిలుపునిచ్చిందన్నారు. అందరూ ఆప్యాయంగా 'స్వామి' అని పిలుచుకునే కామ్రేడ్ బాలానందన్ కార్మిక వర్గ ప్రయోజనాల కొరకు జీవితాన్ని అంకితం చేసిన ఉత్తమ కమ్యూనిస్టు అని కొనియాడారు. కార్మికుల హక్కుల పట్ల, సిద్ధాంత పక్కీకరణ పట్ల ఏమాత్రం సడలింపులను రాజీపడని పోరాటయోధుడు వ్యవస్థ మార్పును తీసుకు రాగలిగిన కార్మిక వర్గ శక్తి సామర్థ్యం పట్ల జీవిత పర్యంతం తిరుగులేని నమ్మకం ఉంచిన ఉత్తముడు బాలానందన్ అని విద్యార్థిగా ఉన్నత చదువులు అభ్యసించనప్పటికీ ఆయనకి ఉన్న అంకితభావం, నిబద్ధతల కారణంగా రాజకీయ సిద్ధాంత అంశాల పట్ల చాలా లోతైన, అద్భుతమైన అధ్యయనం జరిపారన్నారు. అదే విధంగా అనేక రంగాలకు సంబంధించి జరిపిన శాస్త్రీయమైన అధ్యయనాల్లో ఒక తిరుగులేని శక్తి బాలానందం, ఎంతో కఠినమైన విషయాలను కూడా సామాజికంగా అత్యంత అణగారిన వర్గంలోని కార్మికులకు అయినా సులువుగా అర్థమయ్యే విధంగా అతి సరళంగా బోధించడంలో ఆయన సామర్థ్యం ప్రత్యేకంగా ఎంచదగినదని అన్నారు. ఈరోజు జరుగుతున్నటు వంటి ఈ వర్క్ షాప్ ఉద్యమప్రధం కావాలని మన కార్యకర్తలు అధ్యయనాన్ని పెంచుకోవడం ద్వారా పాలకవర్గాల అనుసరిస్తున్న విధానాల్ని తిప్పికొట్టొచ్చు అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ముఖ్య నాయకత్వం పాల్గొన్నారు.

సహాయక చర్యలపై మాక్ డ్రిల్

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని అయినవిల్లి లంక గ్రామంలో తుఫానులు, వరదల్లో ముందస్తు చర్యలపై మాక్ డ్రిల్ కార్యక్రమం శనివారం నోడల్ అధికారి రెవెన్యూ డివిజనల్ అధికారి పి.శ్రీకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరదలు, తుఫా నులు వచ్చినప్పుడు వివిధ శాఖలు అందించు సేవలు రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, అంగన్‌వాడీ, ఎలక్ట్రికల్, ఇరిగేషన్, పోలీస్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బాధితులకు అందించు, సేవలు గురించి మార్క్ డ్రిల్ చేసి గ్రామ ప్రజలకు అవగాహనా కల్పించారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగలక్ష్మమ్మ, మండల అభివృద్ధి అధికారి జి భీమారావు , వివిధ మండల శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వరదల సమయంలో ముందస్తు చర్యలపై మాక్ డ్రిల్

14న ఎఐ శిక్షణా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - ఐ.పోలవరం

జి.మూలపొలం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న యర్రగురువు గ్రామంలో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ శిక్షణా కేంద్రాన్ని సోమవారం ప్రారంభించనున్నారు. న్యాయవాది రేవు అప్పారావు ఆధ్వర్యంలో ఎన్‌ఆర్‌ఐల సహకారంతో ఏప్రిల్ 14న ఈ కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేస్తున్నామని డాక్టర్ రేవు చిన ధనరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్య, వైద్య, రక్షణ, న్యాయ శాఖాధికారులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరవుతారన్నారు. గ్రామీణ యువతకు సాధికారత కల్పించే లక్ష్యంలో భాగంగా కలియుగ పాడవులు ప్రపంచ సాంకేతికను స్థానిక ప్రతిభకు అందుబాటులోకి తీసుకువస్తున్నారని, అందులో భాగంగా మొట్టమొదటి కంప్యూటర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కేంద్రంలో 11 నుంచి 21 సంవత్సరాలు వయస్సు గల గ్రామీణ యువతకు ఎటువంటి ఫీజ్ లేకుండా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌లో శిక్షణ ఇవ్వడానికి, ప్రపంచ కెరీర్ అవకాశాలకు వారిని సిద్ధంచేయడానికి అంకితం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ జయప్రదం చేయాలని కోరారు.

ప్రారంభానికి సిద్ధంగా ఉన్న కంప్యూటర్ సెంటర్

వృత్తి నైపుణ్య శిక్షణతో భవిష్యత్తుకు పునాది

ప్రజాశక్తి - అయినవిల్లి

విద్యాతో పాటు వృత్తి నైపుణ్య శిక్షణను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు మంచి పునాదివేసుకుని ముందుకు ఎదగాలని జిల్లా బాలికా శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి ఎమ్‌వికె.భీమారావు అన్నారు శనివారం అయినవిల్లి మండలంలోని ముక్తేశ్వరం స్థానిక మెకానిక్ గ్యారేజ్ లో ఇంటర్న్‌షిప్ చేస్తున్న విద్యార్థులను సందర్శించి సంతృప్తి వ్యక్తంచేశారు. ముక్తేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఎమ్ శ్రీ ఆధ్వర్యంలో సమగ్రశిక్ష ద్వారా పదవతరగతి పరీక్షలతో పాటుగా 30 మార్కులకు ఒకేషనల్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల అనంతరం లెర్న్ అండ్ ఎర్న్ పద్ధతిలో 12 రోజుల పాటు 30 మంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మకాయల గణేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆటోమోటివ్ ట్రైనర్ వై.వెంకటేష్, అగ్రికల్చర్ ట్రైనర్ కె.కమలప్రియ, జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ కె. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముక్తేశ్వరంలో ఇంటర్న్‌షిప్ చేస్తున్న పదో తరగతి విద్యార్థులు

పాఠశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం మండలం వన్నె చింతలపూడి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠ శాల లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతిని శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.నాగసత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. స్కూల్ యాజమాన్య కమిటీ చైర్మన్ ముత్యాల బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యొక్క జీవిత చరిత్ర, వారి కష్టాలు, మన దేశానికి, మనకు ఆయన చూపిన మార్గదర్శకత్వం గురించి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాటలు పాడారు. కుల నిర్మూలనకు అంబేద్కర్ పాటుపడిన విధానం గురించి పాట రూపంలో విద్యార్థులకు వివరించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు కొవ్వొత్తులు, పూలతో అంబేద్కర్‌కి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బిస్కెట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు.

అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

అసంఘటిత శ్రామిక శక్తి ప్రోత్సాహానికి ఈ- శ్రమ్ పోర్టల్

ప్రజాశక్తి - అమలాపురం

అసంఘటిత శ్రామిక శక్తిని ప్రోత్సహించడానికి కేంద్రం చేపట్టిన ప్రధాన కార్యక్రమం ఈ శ్రమ్ పోర్టల్ అని సహాయ కార్మిక కమిషనర్ నాగలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అసంఘటిత కార్మికుల అతిపెద్ద డేటాబేస్ ఈ- శ్రమ్ పోర్టల్ అన్నారు. రిజిస్ట్రేషన్ నుండి గుర్తింపు వరకు సంక్షేమ పథకాలు, ప్రయోజనాల ను అందించడానికి ఈ పోర్టల్ వీలు కల్పిస్తుం దన్నారు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిం చుకోవడం ద్వారా, ఈ-శ్రమ్ పోర్టల్ కార్మికు లు సామాజిక భద్రత, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక చేరికను పొందేలా కార్మిక వ్యవస్థ ను పెంపొందిస్తుందన్నారు. స్వీయ-నమోదు సౌలభ్యం లబ్ధిదారులకు అందు బాటులో ఉందన్నారు. అసం ఘటితంగా పనిచేసే వీరంతా ఈ శ్రమ్ లో ఉచితంగా నమోదు ఈనెల 17 వరకు చేపట్టిన ప్రత్యేకడ్రైవ్ లో నమోదు చేసుకోవాలన్నారు

గొల్లవిల్లి 'సిఎస్ఎం' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

గొల్లవిల్లిలో నిర్వహిస్తున్న చిక్కం సత్తిరాజు మెమోరియల్ (సిఎస్ఎం) జూని యర్, ఒకేషనల్ కళాశాలల ఇంట ర్మీడియట్ విద్యార్థులు మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాలలో ప్రతిభ కనబరిచారని కళాశాలల సెక్రటరీ, అండ్ కరస్పాండెంట్ చిక్కం వెంకటేశ్వర రాజేంద్రప్రసాద్ శనివారం తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి గ్రూపులో గోసంగి రమ్య 1000 మార్కులకు 971, కళ్యాణం కరుణ్ 965, దొమ్మేటి భవ్య శ్రీ 960,నల్లి లక్ష్మీనారాయణ 949, అయితా బత్తుల వెంకట్ 943, ఎంపిహెచ్‌డబ్ల్యూలో 1000 మార్కులకు అరదాని ధనకుమారి 943, దారా కరుణ శాంతి 936, పినపోతు మధు శేషాద్రి 902 మార్కులు సాధించా రన్నారు. ఫస్ట్ఇయర్ ఎంఎల్‌టి గ్రూపులో 500 మార్కులకు జంగా రమేష్ 443, కుంచే మధు 443, జూనియర్ ఎంపిసి లో 472 మార్కులకు గాను అప్పారి శృతిక 442, ఎంపిహెచ్‌డబ్ల్యూలో ఉందుర్తి శ్రావణి 500 మార్కులకు 437 మార్కులు సాధించార న్నారు. ఎంఎల్‌టిలో దేవరపల్లి ప్రభుతేజ 436, ఎంపిహెచ్‌డబ్ల్యూలో పాలెపు దుర్గా దీపిక 432, పాలెపు ధన కుమారి 426, ఎంఎల్‌టిలో మధుర ధర్మతేజ 421, ఎంపి హెచ్‌డబ్ల్యూలో కాటం శాలిని, ఎంఎల్‌టిలో వాసంశెట్టి అశోక్‌లు 407, ఎంపిసి లో పంచు మర్తి మహాలక్ష్మి 406/470, నూకల రత్నశ్రీ 400/470, ఎంపిహెచ్‌డబ్ల్యూలో మాకే సిరివెన్నెల 400, సిఇసిలో దొమ్మేటి శరణ్య 397 మార్కులు సాధించారన్నారు. విద్యా ర్థులను కళాశాలల చైర్మన్ డాక్టర్ చిక్కం ఉమా మహేశ్వ రరావు, కోశాధికారి మోటూరి సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ కంచుమర్తి బాలాజీ తదితరులు అభినందించారు.

కార్టూన్'నిజం'



ఇంటర్ ఫలితాల్లో మోడరన్ విద్యార్థుల జయకేతనం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఇంటర్ ఫలితాల్లో మోడరన్ జిఆర్‌సి జూనియర్ కళాశాల విద్యార్థులు జయకేతనం ఎగురవేసి, పట్టణ అగ్రగామిగా నిలిచినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ. సెకండ్ ఇయర్ ఎంపిసి గ్రూప్ నందు పి. భారతి-987, డి.సత్య నీరజ-986, బి.జశ్వంత్-986, డి.శ్రీ అంజి-984, బి.తరుణ్ కుమార్-984, కె.కీర్తిక-983, వి.శ్రీ మహతి-982, ఎస్.కీర్తన-982, జి.వి.సాయి దుర్గా-982,పి. కె. సూర్య ఉదయ్-981 మార్కులు సాధించారన్నారు. సెకండ్ ఇయర్ బైపిసి గ్రూప్ నందు పి.ఎల్. సత్య శ్రావ్య-980, సెకండ్ ఇయర్ సిఇసి గ్రూప్ నందు కె. రమ్య-972, ఎంఇసి గ్రూప్ నందు జి.జయ చంద్రిక-972 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో ఎంపిసి గ్రూప్ నందు జి. పూజిత-465, కె లక్ష్మి సత్య-464, సిహెచ్.భాగ్యశ్రీ 464, బి.సంధ్య-464, ఎ.మనోజ్-463, పి.సంజన-463, టి.రమ్యశ్రీ-463, ఎన్.కౌశిక్-461, ఎం.మౌనిక-461, పి.వైష్ణవి-461, ఎ.దుర్గా సాయి సుజి-461, సిహెచ్.శ్రీరామ్-460, జె.ముకుంద ప్రియ-460 మార్కులు సాధించారన్నారు. అలాగే బైపిసి గ్రూప్ నందు కె.గీతాశ్రీ 433, ఎం. ఆశీరా రావు 432, సిఇసి గ్రూప్ నందు ఎం.కామేశ్వరి. -475 మార్కులు రాష్ట్ర స్థాయిలో సాధించారన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ ప్రిన్సిపల్ సిహెచ్.రాజేష్ మాట్లాడుతూ అకాడమిక్ మార్కులతో పాటు జెఇఇ, నీట్, ఎంసెట్ నందు తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం సంతోషదాయకమన్నారు. మార్కులు సాధించేలా తీర్చిదిద్దిన అధ్యాపక బృందాన్ని,విజేతలైన విద్యార్థులను అధినేత జివి.రావు, ప్రిన్సిపల్ సిహెచ్.రాజేష్ అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి.సూర్య ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సిహెచ్.శ్రీనివాస్, మోడరన్ ఇంటర్మీడియట్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో మోడరన్ అధినేత లయన్ జివి.రావు

గోడి గురుకుల విద్యార్థినుల సత్తా..

ప్రజాశక్తి - అల్లవరం

గోడి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ఇంటర్ ప్రథమ సత్తాచాటారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 92.5 శాతం, ద్వితీయ సంవత్సరంలో 98 శాతం ఉత్తీర్ణత సాధించి నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌కిరణ్మయి, వైస్ ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వరమ్మ తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో ఎంపిసి విద్యార్థిని పి.హేమలత 475 మార్కు లకు 455, బైపిసి విద్యార్థిని 440 మార్కు లకు 422 సాధించి ప్రథమ స్థానంలో నిలి చారన్నారు. ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో ఎంపిసి విద్యార్థిని పి.దుర్గ భవాని 1000 మార్కులకు 903, బైపిసి విద్యార్థిని గోగు ప్రియాంక 1000 మార్కులకు 955 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలి చారన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థి నుల ను కళాశాల, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపా ధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

గోడి గురుకుల బాలుర పాఠశాల విద్యార్థుల ప్రతిభ

గోడి బాలుర గురుకుల పాఠశాల విద్యార్థునులు ఇంటర్ ఫలితాలలో ప్రథమ సంవత్సరంలో 84 శాతం, ద్వితీయ సంవత్సరంలో 97 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ నక్క శ్రీనివాస్ శనివారం తెలిపారు. ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో పినపోతు నరేంద్ర శ్యామ్ వర్మ 1000 మార్కులకు 955 సాధించి ప్రథమ, కర్నీడి రమేష్ 948 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో తరపట్ల లక్కీ 470 మార్కులకు 456 మార్కులతో ప్రథమ, పాలమూరు అభిషయ్ 470 మార్కులు 441 మార్కులతో ద్వితీయ, పెయ్యల బాలాజీ 470 మార్కులకు 438 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారన్నారు. విద్యార్థునులను కళాశాల, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

ఎడ్యుకేర్ కళాశాలలో 84 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి- మామిడికుదురు

ఎడ్యుకేర్ జూనియర్ కళాశాల తాటిపాకలో చదివే ఇంటర్ విద్యార్థులు 84 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో టాపర్‌గా నిలిచింది. జూనియర్ ఎంపిసిలో పి.జీవనవల్లి 466/470 మార్కులు సాధించింది. సీనియర్ ఎంపిసిలో ఐ.జితేంద్ర 990/1000 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను కరస్పాండెంట్ కె.మరాఠీ అభినందించారు అద్భుత విజయాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు.

కొత్తపేట సిద్ధార్థ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - కొత్తపేట

ఇంటర్ ఫలితాల్లో కొత్తపేట సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించి రాష్ట్ర ర్యాంకులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కట్టా నాగమోహన్ తెలిపారు. ఫలితాలపై ఆయన తెలిపిన వివరాలు.. ఇంటర్ ఎంపిసి విద్యార్థులు 1000 మార్కులకు వై.అసూజ 989, ఎస్.చార్విజ 981, వి.జోస్నవి, లక్ష్మి 980, బి.యాష్మిన్ 976, పి.అపర్ణ 972, టి.దేవి చరణ్య 970 సాధించినట్లు తెలిపారు అలాగే మొదటి సంవత్సరం విద్యార్థులు ఎంపిసిలో 470 మార్కులకు వై.శ్రీ వర్షిణి 465, వై.హారిక వరశ్రీ 464, కె.భవ్య సావిత్రి 454, సిహెచ్.కావ్యాంజలి 453, జి.శశి 453, ఎన్‌ఎస్‌ఎస్‌విఎస్.దేవి 452 మార్కులు సాధించర్నారు. ఇంటర్ సెకండియర్ బైపిసిలో 1000 మార్కులకు వి.లీలామహేశ్వరి 972, వై.వేణు శ్రీ 968 సాధించినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం బైపిసి గ్రూపు 440 మార్కులకు సిహెచ్.అలేఖ్య 422, వి.మీనాక్షి 421 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ రెడ్డి సుబ్రమణ్యం మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో లక్ష్యసాధనతో ముందుకు వెళ్లాలన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ కట్టా నామోహన్, కళాశాల రెడ్డి సత్యనారాయణ, అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థినుల అభినందిస్తున్న రెడ్డి సుబ్రహ్మణ్యం

ఇంటర్ ఫలితాల్లో ఎంపిఎస్ హవా

ప్రజాశక్తి - మండపేట

ఎంపిఎస్ విద్యా సంస్థ ఇంటర్ ఫలితాల్లో మరోసారి తన హవా కొనసాగించింది. ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విద్యార్థిని చక్కా ఉమా సుప్రజ 989/1000 మార్కులు, చిలుకూరి సాత్విక, మేడిత సత్య ప్రసన్న లు 987 మార్కులు, పాలచర్ల నాగ సాహితి, రాయుడు తులసీ శ్రీ దీక్షిత లు986 మార్కులు, సూతపల్లి శ్రీ పవన్ కృష్ణ, కంకటాల ఐశ్వర్య లు 985మార్కులతో రాష్ట్ర స్థాయిలో పలు ర్యాంక్ లు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ దేవళ్ళ సాయి గంగాధర్ తెలిపారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి గ్రూప్ ఫలితాల్లో పెండ్యాల శ్రీ వల్లి, కొండా లక్ష్మీ దేవిలు 464/470 మార్కులు, జోన్నపల్లి హేమంత్ వీర్, నెల్లి జాస్మిన్, సబ్బిశెట్టి సీతా సంతోషి, కోడూరి సాయి శ్రీరామ శ్రవణ్‌లు 463 మార్కులు, బొల్లోజు అమత శ్రీ వానేశ్వరి 462 మార్కులతో స్టేట్ ర్యాంక్ లు సాధించగా, పలువురు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, ఇందుకు కారకులైన అధ్యాపక బందాన్ని ఎంపిఎస్ విద్యా సంస్థల అధినేత, వల్లూరి చిన్నారావు అభినందించారు.

ర్యాంకులు సాధించిన ఎంపిఎస్ విద్యార్థులు

అంగర శ్రీ సిద్ధార్థ విద్యార్థుల విజయఢంకా

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

శనివారం విడుదల చేసిన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో అంగర శ్రీ సిద్ధార్థ జూనియర్ కళాశాలలో చదువుతున్న గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో విజయఢంకా మోగించారు. విద్యార్థులుగా తీర్చి దిద్దిన సిద్ధార్థ కళాశాల యాజ మాన్యాన్ని పలువురు అభినందించారు. ఎంపిసిలో స్టేట్ 5వ ర్యాంక్ ..సెకండ్ ఇయర్ ఎంపిసిలో 1000 మార్కులకు వల్లూరు విద్యార్థి బొడ్డు దివ్య 988 మార్కులు, కపిలేశ్వరపురం విద్యార్థి చిట్టూరి సంధ్య, 981, పెదపళ్ళ విద్యార్థి గుత్తుల మహేశ్వరి, 981, పామర్రు విద్యార్థి పెద్దిరెడ్డి బాలశ్రీ, 980 మార్కులు సాధించారు. సెకండ్ బైపిసి లో చింతలూరు విద్యార్థి ఇంటి మహాలక్ష్మి, 982 మార్కులు, పామర్రు విద్యార్థి కడలి సౌమ్య 971, కురకాళ్లపల్లి విద్యార్థి పలివెల భానుసుప్రియ 970 మార్కులు సాధించారు. సెకండ్ సిఇసిలో దుళ్ళ విద్యార్థి మెర్ల నాగలక్ష్మి 956, అంగర విద్యార్థి గొడితి అభినయ్ 943, నవాబుపేట విద్యార్థి తిప్ప నాగలక్ష్మి 937 మార్కులు సాధించారు. అలాగే ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపిసిలో 470 మార్కులకు, అంగర విద్యార్థి కోట గౌతమి 459, పినపళ్ళ విద్యార్థి పిల్లల దీపిక, 455 , బైపిసిలో440 కు నవాబుపేట విద్యార్థి అంగర అంజలి, 414, పెదపళ్ళ విద్యార్థి ఇళ్ల శ్రీ రమ్యా, 410, సిఇసిలో 500 కు నర్సిపూడి విద్యార్థి కట్టమూరి వాసవి 446, దుళ్ళ విద్యార్థి భావనా మహాలక్ష్మి 444 మార్కులు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శ్రీ సిద్ధార్థకళాశాల చైర్మన్ వాకా దివ్య శేఖర్, కరస్పాండెంట్ వి.రాజా, అధ్యాపకులు, తదితరులు అభినందించారు.

విద్యార్థిని బొడ్డు దివ్యను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

ఇంటర్‌లో ప్రభుత్వ కళాశాలల విజయభేరి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా ఉత్తీర్ణత సాధించి విజయభేరిమోగించారని ముమ్మిడివరం డాక్టర్ ఎంజిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి. లక్ష్మి ప్రశాంతి తెలిపారు. నగర పంచాయతీ పరిధిలోని డాక్టర్ మోకా గణపతిరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల కు చెందిన విద్యార్థులు శనివారం ఇంటర్ బోర్డు ప్రకటించిన పలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించారన్నారు. మెదటి సంవత్సరం పరీక్షకు 87 మంది హాజరుకాగా 42 మంది పాసై, 48.27 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షకు 62 మంది హాజరు కాగా 33 మంది పాసై 53.22 శాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారన్నారు. ద్వితీయ ఎంపిసిలో కె. ఫణీంద్ర 901/1000 మార్కులు సాధించగా, బైపిసి లో నాతి షాలిని 828/1000, సిఇసిలో ఎ. అనూష 887/1000, హెచ్ఇసిలో త్రినాథ్ 707/1000 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారన్నారు. ఈ ఫలితాలు సాధించడంలో అధ్యాపకులు, విద్యార్థుల సమిష్టి కృషి ఫలితమేనన్నారు. అలాగే సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలకు చెందిన ఎంపిసి విద్యార్థిని సిహెచ్.మౌనిక 978/1000 మార్కు లు, బైపిసి వి ద్యార్థిని పి.శ్రా వణి జ్యోతికి 924/1000 మార్కులు సాధి ంచారని కళా శాలకు చెందిన మొదటి సంవత్సరం 70 మంది హాజరు కాగా 45 మంది పాసై 65 శాతం ఉత్తీర్ణత సాధించారని, ద్వితీయ సంవత్సరం 50 మంది హాజరు కాగా40 మంది పాసై 80 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ టి.గంగా భవాని తెలిపారు.



కె.ఫణీంద్ర



నాతి షాలిని

పామర్రు ప్రభుత్వ కళాశాల బాలికల సత్తా

కె.గంగవరం: మండలంలోని పామర్రు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు మొదటి మూడు ర్యాంకులు బాలికలు సత్తాచాటారు.. పామర్రుకు చెందిన నున్న సాయి అంజలి 952 మార్కులతో ప్రథమ, కోటిపల్లి గ్రామానికి చెందిన ఎస్.బిందుమాధవి 919 మార్కులతో ద్వితీయ, యండగండి గ్రామానికి చెందిన జి.లక్ష్మీ మౌనిక 867 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచినట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఇతర అధ్యాపకులు అభినందించారు.

ఉపాధి వెతలు.. గ్యాస్ భారాలు..

గోదారి గలగలలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉపాధి కూలీలు వేతన వెతలతో ఇబ్బందులు ఎదర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉపాధి పనులకు సంబంధించిన బకాయిలు నిలిచిపోవటమే ఈ దుస్థితి కారణం. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉపాధి చట్టానికి తూట్లు పొడుస్తున్న విషయం విదితమే. సంస్కరణల పేరుతో అనేక మార్పులు తీసుకొచ్చింది. రెండేళ్ల క్రితం నూతన సాఫ్ట్‌వేర్ అమలు చేసి కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణ అంటూ సాకు చెప్పింది. దీనికి తోడుగా రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన ప్రతిసారీ ఫీల్డ్ అసిస్టెంట్లను వేధింపులకు గురి చేస్తూ అక్రమ తొలగింపులకు పాల్పడుతున్నాయి. మరోవైపు ఉపాధి చట్టానికి తూట్లు పొడిచి నెలల తరబడి కూలీలకు బకాయిలు పెట్టడం పరిపాటిగా మారింది. సమ్మర్ ఎలవెన్స్‌లకు మంగళం పలకడం, కూలీలకు కావల్సిన పనిముట్లు వారే తెచ్చుకోవాలని చెప్పడం వంటివి కూలీలకు వేదన మిగులుస్తున్నాయి. మరోవైపు ప్రాథమిక వైద్యం అందించే కిట్లు లేకపోవటతో పాముకాట్లకు, వడదెబ్బ కారణంగా మృతువాత పడటం పరిపాటిగా మారింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణమే ఉపాధి బకాయిలు చెల్లించటంతో పాటు పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఉపాధి కూలీలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల అడ్మిషన్ల జోరు ఈ వారం మరింత పెరిగింది. వారాంతంలో ఇంటర్ ఫలితాలు వెల్లడైన విషయం విదితమే. విద్యా సంవత్సరం త్వరగా ప్రారంభం కావటంతో ప్రైవేట్ కాలేజీలలో మరింత జోష్ పెరిగింది. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న కొన్ని కార్పొరేట్ కళాశాలల నుంచి పిఆర్‌ఒల పేరుతో ప్రతినిధులు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రవేశాలకు ఆహ్వానం పలుకుతున్నాయి. విద్యార్థుల వివరాలు, ఫోన్ నంబర్లు, చిరునామాలు సేకరించి కళాశాలలకు రావాలని కోరారు. కొన్ని కళాశాలల యాజమాన్యాలు ఇంటింటికీ వెళ్లి బ్రోచర్లు అందించి, ఫీజు రాయితీలు కూడా ఇస్తామని హామీలు గుప్పించి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అడ్వాన్సుల రూపంలో కొంత మొత్తం నగదు కట్టించుకొని సీటు రిజర్వు చేయిస్తున్నట్టు సమాచారం. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తమ ఫలితాలు వెలువడిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలకు పంపిస్తారనే ఆశాభావం అధ్యాపకులలో వ్యక్తవముతోంది. .

వినియోగదారులపై బండ భారం

కేంద్ర ప్రభుత్వం వంటగదిలో చిచ్చుపెట్టడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఒకే సారి రూ.50 పెంచటతో ప్రస్తుతం 14 కేజీల సిలిండర్ ధర రవాణా ఛార్జీలతో కలిపి సుమారు రూ.950కి చేరింది. గత ఏడాది ఎడా పెడా సిలిండర్ ధరలు పెంచినప్రభుత్వం ఎన్నికల ముందు ధరలు తగ్గించి ప్రజలను మభ్యపెట్టిందనే అభిప్రాయం వినియోగదారులలో వ్యక్తమవుతోంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత సిలిండర్ ధరలు నిబంధనల చట్రం వెంటాడింది. ఫలితంగా అర్హులకు సైతం ఉచితం అందని ద్రాక్షలా మారింది.

తాజా ధరల పెంపు తమకు సంబంధం లేదనటంపై విమర్శలు విన్పిస్తున్నాయి. ఇప్పటికే నిత్యావస సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గడిచిన 10 నెలలో ధరల నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మరోవైపు వంటగ్యాస్ ధర పెంపు గోరుచుట్టుపై రోకలిపోటులా మారుతోంది. పాలకులుఇప్పటికైనా స్పందించి ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

మొక్కుబడిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఏర్పాటైన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ మొక్కుబడిగా సాగుతోంది. కొన్ని మండలాలల్లో వరికోతలు ఇప్పటికే 50 శాతం పూర్తయిన విషయం విదితమే. మరి కొన్ని మండలాల్లో ఇప్పటికీ 10 శాతం కూడా పూర్తికాలేదు. రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియ ప్రారంభిచిన విషయం విదితమే. అయితే సాంకేతిక సమస్యలు, గోనె సంచుల సరఫరా వంటి సమస్యలు ఆదిలోనే హంసపాదులా మారాయి. మరోవైపు అక్కడక్కడా కురుస్తున్న వర్షాలు గోరుచుట్టుపై రోకలి పోటులా మారింది. రైతన్నల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో దళారులను ఆశ్రయించక తప్పడం లేదు. ప్రభుత్వ మద్దతు ధరకు క్వింటాకు రూ.300 తక్కువగా విక్రయించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపాలనే రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో 8 మందికి గాయాలు

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెం జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది గాయపడ్డారు. ఒక కుటుంబం అన్నవరం దర్శనానికి కారులో వెళ్లి శనివారం తిరుగు పయనమయ్యారు. కారు యర్నగూడెం వద్ద పాత హైవేనుంచి కొత్తగా వేస్తున్న సర్వీస్ రోడ్ వద్ద అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని పల్టీలు కొట్టుకుంటూ పక్కన పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను హైవే అంబులెన్స్‌లో గోపాలపురం ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరి అరెస్ట్

రూ.50 వేల స్వాధీనం

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం ఎస్‌జికె క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారన్న సమాచారంతో 11న రాత్రి పదిన్నర గంటలకు రామయ్య వీధిలో గల ఒక డాబాలో దాడి చేసి ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు. 2 సంవత్సరాలుగా క్రితం ఇంటిని కొనాల శ్రీనివాసరెడ్డి అద్దెకు తీసుకొని క్రికెట్ బెట్టింగులు కావలసిన టివి, ల్యాప్‌టాప్ ఫోన్ లను ఏర్పాటు చేసుకొని అసిస్టెంట్‌గా మాచవరానికి చెందిన రాజ్ నాగబాబు ను జతచేసి పెట్టుకొని క్రికెట్ బెట్టింగులు నిర్వహిస్తున్నట్లు నిందితులు తెలిపారు. రామచంద్రపురం ఎస్ఐ నాగేశ్వరరావు తన సిబ్బందితో రైడ్ చేసి నిందితుల నుండి రూ.50 వేలను, 9 సెల్‌ఫోన్ లను, 1 ల్యాప్ టాప్ ను, ఒక టివి, సెట్ టాప్ బాక్స్, ఫైబర్ బాక్స్, మోటార్ సైకిల్ సీజ్ చేసి కేసు నమోదు చేశారు. నిందితులను రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ వివరించారు. క్రికెట్ బెట్టింగ్ గురించి ఏ విధమైన సమాచారం తెలిసిన డిఎస్‌పి రఘువీర్, రామచంద్రపురం సెల్ 9440796507, లేదా సిఐ వెంకట నారాయణ సెల్ 9440796536, ఎస్ఐ నాగేశ్వరరావు సెల్ 9440796589 నెంబర్లకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి -ఏలేశ్వరం

స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎదురెదురుగా వస్తున్న మోటార్ సైకిళ్లు ఢీకొన్న సంఘటనలో గాయపడ్డ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ ఎన్.రామలింగేశ్వర్ తెలిపారు. ఏలేశ్వరం గొల్లలపేటకు చెందిన లారీ డ్రైవర్ బుద్ధాని సూరిబాబు (36) శుక్రవారం సాయంత్రం తన బైకుపై వెళుతుండగా ఎదురుగా వస్తున్న బైకు ఢీకొంది. సూరిబాబు తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆయన తెలిపారు. సూరిబాబు భార్య లక్ష్మీ ప్రసన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చెత్తను తొలగించి ప్రజల ఆరోగ్యం కాపాడాలి

ప్రజాశక్తి - యానాం

స్థానిక ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయం వద్ద ఏఐడిఎంకె సెక్రెటరీ మంచాల సత్య సాయికుమార్ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ చెత్తను వెంటనే తొలగించి ప్రజల ఆరోగ్యం కాపాడాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి డంపింగ్ యార్డ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలన్నారు. తక్షణం డ్రైనేజీలో దోమల నివారణ మందు జల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం ప్రెసిడెంట్ పెద్ద వెంకన్న, మాగాపు సుబ్బారావు, యానాం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ ఈలపోలు విష్ణువర్ధన్ రావు, పెనుగు వెంకటేష్, చెక్కల అరుణ్ కుమార్, వేగేశ్న చిన్న రాజు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి నిల్వల పరిశీలన

ప్రజాశక్తి - యానాం

తాగునీటి నిల్వలను పరిపాలనాధికారి మునిస్వామి అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ప్రజా పనుల శాఖ ఆధ్వర్యంలోని మంచినీటి చెరువుల నుండి ప్రజలకు మంచినీటి సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నల్లచెరువు 50 ఎకరా లు మంచినీటి ట్యాంకులలో నీటి నిల్వలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

ఈదురు గాలులు, వర్షం

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలో పలు గ్రామాల్లో శనివారం సాయంత్రం ఒక్కసారిగా భారీ ఈదురుగాలులతో వర్షం కురవడంతో గ్రామాల్లో చెట్లు నేలకొరిగాయి. ప్లెక్సీ బోర్డులు, రేకుల షెడ్ల రేకులు ఎగిరిపోవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ ఈదురుగాలుల వర్షంతో విద్యుత్ అంతరాయం కలిగింది. ఈ ఈదురుగాలి వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుందని మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గండేపల్లి, మురారి, మల్లేపల్లి గ్రామాల్లో గండేపల్లి జాతీయ రహదారి పక్కనే ఒక కారుపై చెట్టు పడింది.

ఆలయ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి..

ప్రజాశక్తి - యానాం

భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి (మీసాల వెంకన్న) ఆలయ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు కోరారు. ఈ మేరకు శనివారం మల్లాడి స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలయ కాంపౌండ్ వాల్ నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. యానాంలో ప్రధానంగా ఉన్న సమస్య డంపింగ్ యార్డ్ అని దానికి సంబంధించి ప్రత్యామ్నాయంగా ఒక ప్రైవేట్ స్థలంలో కొన్ని నెలలు చెత్త డంప్ చేస్తారని తెలిపారు. జూన్ ఆరో తారీకున రాష్ట్రీయ బ్రేజోనలు సందర్భంగా క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా క్రికెట్ మ్యాచ్ టోర్నమెంట్, చెస్ టోర్నమెంట్ జరుగుతాయన్నారు.

స్వామివారికి చక్రస్నానంనిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా వెంకన్న చక్రస్నానం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ భూ సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలు భాగంగా ఆదివారం స్వామి వారి చక్ర స్నానం ఘనంగా నిర్వహించారు. స్వామివారిని ఆలయం నుంచి ఊరేగింపుగా గౌతమి గోదావరి నదికి తీసుకు వెళ్లి పుష్కరాల రేవులో స్వామి వారికి చక్రస్నానం నిర్వహించారు. శనివారం కావడంతో అత్యధికంగా యాత్రికులు పాల్గొన్నారు.

బాల బాలాజీ స్వామి ఆదాయం రూ.2.26లక్షలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానానికి వివిధ విభాగాల ద్వారా శనివారం రూ.2,26,303 ఆదాయం సమకూరిందని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు. ఇందులో శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.10,116, నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.82,254 ఆదాయం సమకూరిందన్నారు 3,500 మంది యాత్రికులు స్వామివారిని దర్శనం చేసుకోగా 1,800 మంది అన్న ప్రసాదం స్వీకరించారన్నారు

ఇంటర్‌లో పెరిగిన ఉత్తీర్ణతా శాతం

ప్రజాశక్తి - అమలాపురం

ఇంటర్ ఫలితాల్లో జిల్లాలో ఉత్తీర్ణతా శాతం పెరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి సోమశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ విద్యా మండలి విడుదల చేసిన పరీక్ష ఫలితాలలోఉత్తీర్ణత శాతం జిల్లాకు సంబంధించి ప్రథమ సంవత్సరంలో 63, ద్వితీయ సంవత్సరం 78 గా ఉందని ఆయన తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది ప్రథమ సంవత్సరం ఉత్తీర్ణత గత ఏడాది ఉత్తీర్ణత శాతము కంటే 3 శాతం, ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత శాతం గత ఏడాది కంటే 6 శాతం పెరిగిందన్నారు. రాష్ట్రంలోని జిల్లాల యొక్క స్థానములలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రథమ సంవత్సరం విషయంలో గత ఏడాది 17వ స్థానంలో ఉండగా ఈ ఏడాది 16వ స్థానంలో ఉందన్నారు. ద్వితీయ సంవత్సరం విషయంలో గత ఏడాది 17వ స్థానంలో ఉండగా ఈ ఏడాది 19వ స్థానంలో ఉందన్నారు.. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం విద్యార్థులు 13 నుంచి 22వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. సప్లిమెంటరీ ఎగ్జామినేషన్స్ మే 12వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు ఉదయం, మధ్యాహ్నం నిర్వహిస్తారన్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు రెండు సెషన్స్‌లో నిర్వహిస్తారన్నారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణులయి, కొన్ని సబ్జెక్ట్స్‌లో మార్కులు తక్కువ వస్తే బెటర్ మెంట్ పద్ధతిలో పరీక్ష ఫీజు చెల్లించడానికి తప్పిన విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించడానికి 15వ తేదీ నుంచి 24వ తేదీ లను ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రకటించిందన్నారు. సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు మే 28 వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు జిల్లాల ముఖ్య కేంద్రములలో మాత్రమే నిర్వహిస్తారన్నారు.

ప్రభుత్వ కాలేజీ విద్యార్థికి 982 మార్కులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

వెంకటేష్

పట్టణంలోని కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో చల్ల వెంకటేష్ 982 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. పలివేల జ్ఞానాభి షిక్త 941 మార్కులతో ద్వితీయ స్థానం సాధించిందని, మోర్త రామ్ చరణ్ తేజ 850 మార్కులతో ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ వివరించారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక బందం అభినందించారు.

పాత్రికేయులపై కేసులు ప్రజాస్వామ్య విలువలకు విఘాతం

ప్రజాశక్తి - అంబాజీపేట

పాత్రికేయులపై అక్రమ కేసుల నమోదు ప్రజాస్వామ్య విలువలకు, పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తుందని ఎపిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కోశాధికారి మట్టపర్తి శ్రీనివాస్ అన్నారు. అంబాజీపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనంజయరెడ్డితో పాటు మరో ఆరుగురిపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని రాష్ట్ర కోశాధికారి శ్రీనివాస్‌తో పాటు తాజా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పళ్ల సూర్యప్రకాశరావు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ది అంబాజీపేట జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు సంఘీభావం తెలిపారు. పల్నాడు జిల్లాలో జరిగిన హత్యోదంతంలో దోషులను శిక్షించాల్సింది పోయి, వార్త కవర్ చేసిన సాక్షి జర్నలిస్టులపైనా, మీడియాపైనా,కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. వార్తలో పేర్కొన్న విషయాలలో నిజానిజాలను ఖరారు చేసుకుని నిందితులపై చర్యలు తీసుకోవడం మాని, పాత్రికేయులపై కేసులు పెట్టడం అన్యాయమన్నారు. జర్నలిస్టులపై నమోదైన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సిఎన్.మూర్తి, ఐపి.కుమార్, మాలే దుర్గా ప్రసాద్, జల్లి విక్టర్ కుమార్, దంగేటి సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో ముద్రగడ గిరిబాబు పర్యటన

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

మండలంలోని పోతులూరులో వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు శనివారం పర్యటించారు. గిరిబాబుకు వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలను అభిమానులను కలిసిన అనంతరం గిరిబాబు మాట్లాడుతూ అందరూ రాజకీయంగా తనను ముందుకు తీసుకువెళ్లి ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గంలో కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని గ్రామాల్లో పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసి మళ్లీ అధికారంలోకి వచ్చేవరకు పార్టీకి కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోళ్ల క్రాంతి సుధాకర్, సర్పంచ్ బోండి రాంబాబు, శెట్టి సత్తిబాబు, చక్కపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చిన్నారికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానం సాధించిన చిన్నారి హేమాక్షిక రెడ్డి

మండలంలోని జొన్నాడకి చెందిన మేడపాటి నాగేంద్ర సత్యనారాయణ రెడ్డి, మల్లేశ్వరి దంపతుల కుమార్తె హేమాక్షిక రెడ్డి(2) 108 ఫ్లై కార్డులను అతి తక్కువ సమయంలో గుర్తించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ 2025లో చోటు దక్కించుకున్నట్లు చిన్నారి తల్లిదండ్రులు శనివారం తెలియజేశారు. రెండు ఏళ్ళ కన్నా చిన్న వయసులో 4 నిమిషాల, 44 సెకండ్లలో పండ్లు, జంతువులు, శరీర భాగాలు, పక్షులు, వాహనాలు, ఇతర వస్తువులతో కూడిన 108 ఫ్లై కోర్డ్లను గుర్తించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో 'ఐబిఆర్ అచీవర్' అనే అవార్డును చిన్నారి హేమాక్షిక రెడ్డి దక్కించుకుందన్నారు. ఇంతటి చిన్న వయసులో అత్యంత ప్రతిభను కనబరిచినందుకు చిన్నారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తెలియజేసిన పరిజ్ఞానంతో ఇంతటి ప్రతిభను కనబరిచిన చిన్నారిని పలువురు గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం స్థానిక సీనియర్ నాయకులు తాడి శ్రీనివాస్ రెడ్డి, గొడవర్తి బాబి, తదితరులు చిన్నారి హేమాక్షిని అభినందించి ఘనంగా సత్కరించారు.

ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో రెసిడెన్సీ ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో 23వ వార్డు కౌన్సిలర్ సేపేని సురేష్ కుమార్ దంపతులు నిర్మించిన శ్రీ సాయిరూప స్టార్ రెసిడెన్సీని శనివారం పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జి దవులూరి దొరబాబు, వైసిపి సీనియర్ నాయకులు దవులూరి సుబ్బారావులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రైల్వే స్టేషన్ బస్టాండ్ సెంటర్ కావడంతో ఇక్కడ వసతి కోసం ప్రైవేట్ యాజమానులు అధిక రేట్లు పెట్టి ఇబ్బందికి గురి చేస్తున్నందున, సామాన్య ప్రజలకు సైతం ధరలు అందుబాటులో ఉండేలా సేవలను అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్ (చిన్ని), కౌన్సిలర్ బలుసు వాసు, నాయకులు కంటే జగదీష్ మోహన్, వల్లూరి దొరబాబు, గోలి వెంకట అప్పారావు చౌదరి, మాజేటి కృష్ణ, లయన్స్ క్లబ్ నాయకులు చిత్తలూరి వీర్రాజు (రాజా), మేకా శ్రీనివాసరావు, కర్రి ఆదినారాయణ రెడ్డి, అమలకంటి శ్రీనివాసరావు, కాపుగంటి పైడి రత్నం, కూటమి నాయకులు అందుగుల జార్జి చక్రవర్తి, కాళ్ళ రవీంద్ర పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవిత చరిత్రపై రచనా పోటీలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా శనివారం మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎండియుడబ్ల్యూఎ) ఆధ్వర్యంలో అంబేద్కర్ జీవిత చరిత్రపై ప్రతిభా పోటీలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో అసోసియేషన్ కో ఆర్డినేటర్ రెడ్డి గిరిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిభ చాటారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ నెల 14 జరిగే అంబేద్కర్ జయంతి సభలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కన్నీడి వెంకట రమణ, కుసుమ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కమిడి ఈశ్వరీబాయి, రొక్కం లోవరాజు, కోశాధికారి విప్పర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పతకాలు సాధించిన పిఠాపురం బాక్సర్స్

ప్రజాశక్తి-పిఠాపురం

7వ రాష్ట్రస్థాయి యూత్ ఉమెన్ బాక్సింగ్ పోటీలలో పిఠాపురం బాక్సర్స్ పతకాలు సాధించారని కోచ్ పి.లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎపి బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు పర్యవేక్షంలో శనివారం విశాఖపట్నం పోర్టు స్టేడియంలో జరిగిన 7వ రాష్ట్రస్థాయి యూత్ ఉమెన్ బాక్సింగ్ పోటీలలో జె.ఐశ్వర్య సూర్య దీపిక రజత పతకం, 70 కేజీల విభాగంలో ఎవిఎస్ వైష్ణవి కాంస్య పతకం సాధించారన్నారు. వీరిని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ బి.శ్రీనివాస్ కుమార్, కె.పద్మనాభం అభినందించారు.

అంతిమ సంస్కారం గౌరవప్రదంగా ఉండాలి

ప్రజాశక్తి - కొత్తపేట

కైలాస భూమి ప్రారంభ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ సత్యానందరావు, ఎంపీ హరీష్

జీవిత మజిలీలో అంతిమ సంస్కారం కూడా గౌరవప్రథంగా ఉండాలని కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట బోడిపాలెం వంతెన దిగువన సుడిగుండాల పాయ వద్ద ఏర్పాటు చేసిన కైలాస భూమిని ఎంపీ హరీష్ మాదుర్, జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్ లతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ 2012లో శ్రీకారం చుట్టుకుని నేడు నా చేతుల మీదుగా భవనాలను ప్రారంభించానన్నారు. లైన్స్ క్లబ్ అధ్యక్షులు నంబూరి వీర వెంకటరెడ్డియ్య కృషి అభినందనీయమన్నారు. ఈ కైలాస భూమి అభివృద్ధి చేయడానికి సహకరించిన లైన్స్ క్లబ్ సభ్యులు నంబూరి రెడ్డయ్య, బాదం ఐ బ్యాంక్ నిర్వాహకులు బాదం బాలకృష్ణ, దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఎంపీ నిధులు ఇచ్చిన హరీష్ మధూర్‌కు, నిధులు కేటాయించిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఎంఎల్‌ఎ సత్యానందరావు ధన్యవాదాలు తెలియజేశారు, ఎంపీ హరీష్ చేతుల మీదుగా కైలాస రథాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు, ఆకుల రామకృష్ణ, బూసి జయలక్ష్మి భాస్కరరావు, చిలువూరి సతీష్ రాజు, పాలూరి సత్యానందం, ముత్యాల బాబ్జీ, మిద్దే ఆదినారాయణ, ధరణాల రామకృష్ణ, కంఠంశెట్టి చంటి, అయినవిల్లి సత్తిబాబు గౌడ్,పల్లి శాంతి, బీర ఇస్సాక్, వీళ్ళ మారుతి ప్రసాద్, డిఎస్‌పి సుంకర మురళీమోహన్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాత తహశీల్దార్ కార్యాలయ స్థలం పరిశీలన

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట పాత పోలీస్ స్టేషన్ వద్ద గల పాత తహశీల్దారు కార్యాలయ స్థలాన్ని, భవనాన్ని పెద్దాపురం ఎంఎలఎ నిమ్మకాయ చినరాజప్ప శనివారం పరిశీలించారు. సామర్లకోట సబ్ రిజిస్టర్ కార్యాలయం సామర్లకోట-పెద్దాపురం ఎడిబి రోడ్డులోని పట్టణానికి దూరంగా మాజేటి నగర్లో అద్దె భవనంలో కొనసాగుతుండగా, సామర్లకోట పట్టణ ప్రజలకు అందుబాటులోనికి తెచ్చేందుకు ప్రస్తుతం ఖాళీగా ఉన్న పాత తహశీల్దారు కార్యాలయాన్ని, ప్రక్కన గల ఖాళీ స్థలాన్ని ఎంఎల్‌ఎ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మార్పు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. ఆయన వెంట తహశీల్దార్ కె.చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి పట్టణ కార్యదర్శి బడుగు శ్రీకాంత్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్ (చిన్ని), కౌన్సిలర్ బలుసు వాసు, నాయకులు కంటే జగదీష్ మోహన్, వల్లూరి దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

సంస్మరణ సభలో పాల్గొన్న మంత్రి, ఎంఎల్, మాజీలు.

'గట్టి'కి ఘన నివాళి

ప్రజాశక్తి- కడియం

కడియపులంక మాజీ సర్పంచ్ గట్టి సత్య నారాయణమూర్తికి పలువురు ఘనంగా నివాళులర్పించారు. గట్టి సంస్మరణ సభ శనివారం బుర్రిలంకలో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేష్, ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్, మాజీ ఎంఎల్‌ఎ బూరుగుపల్లి శేషారావు తదితరులు హాజరయ్యారు. గట్టితో వారికి గల అనుబంధాన్ని అందరితో పంచుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా కడియం, ఆలమూరు, రాజమహేంద్రవరం రూరల్, రాజానగరం మండలాలకు చెందిన అనేకమంది నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

దాతలు ముందుకు రావాలి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

పేదలను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని ధర్మవరం పంచాయతీ కార్యదర్శి బి.కామరాజు పేర్కొన్నారు. శనివారం సదా మీ సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రతినెల నిరుపేద విద్యార్థులకు అందించే పౌష్టికాహార కిట్లను ఆయన అందజేశారు.

అవార్డు ప్రదానం చేసిన గుజరాత్ సీఎం భూపేంద్రభాయ్ పటేల్

విసి ప్రసన్నశ్రీకి 'రత్నసింహ్‌జీ మహీదా' అవార్డు

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విసి ఎస్.ప్రసన్నశ్రీకి గుజరాత్ సిఎం భూపేంద్రభాయ్ పటేల్ "రత్నసింహ్‌జీ మహీదా మెమోరియల్ అవార్డు"ను ప్రదానం చేశారు. గుజరాత్‌లోని నర్మదా జిల్లా రాజ్‌పిప్లాలో ప్రతిష్టాత్మక సామాజిక సంస్కర్త, విద్యావేత్తలు, గిరిజనుల సంక్షేమానికి అంకితం చేసిన దివంగత రత్నసింగ్‌జీ మహిదా జ్ఞాపకార్థం ఈ అవార్డును ఈ ఏడాది నుంచే ప్రారంభించారు. దేశవ్యాప్తంగా గిరిజనలు అభివృద్ధికి కృషి చేసిన నన్నయ విసి ఎస్.ప్రసన్నశ్రీ, బిర్సాముండా గిరిజన విశ్వవిద్యాలయం విసి మధుకర్భాయ్ ఎస్.పృథ్వీలకు అవార్డులను ప్రదానం చేశారు. అవార్డు గ్రహీత ప్రసన్నశ్రీ మాట్లాడుతూ రత్నసింహ్‌జీ మహీదా అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందన్నారు. గిరిజనాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. రత్నసింహ్‌జీ మహీదా అవార్డు అందుకున్న విసి ప్రసన్నశ్రీకి విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

ప్లాస్టిక్ వ్యర్థాలను అరికట్టాలి

ప్రజాశక్తి -కరప

ప్లాస్టిక్ వ్యర్థాలను అరికట్టడం ప్రజలను చైతన్యపరిచినప్పుడే సాధ్యమవుతుందని మండల పంచాయతీ విస్తరణ అధికారి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. శనివారం నడకుదురు, పెద్దాపురపాడు, కొరుపల్లి గ్రామాలలో చెత్త సేకరణ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, వాడిన ప్లాస్టిక్ వ్యర్థాలను డ్రైనేజీ, పంట కాలువల్లోని వెయ్యరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వరిజ, వీరభద్రరావు, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

చురుగ్గా ఉపాధి హామీ పనులు

ప్రజాశక్తి-కిర్లంపూడి

మండలంలోని శృంగరాయునిపాలెంలో ఉపాధి పనులు చురుగ్గా సాగుతున్నాయని ఉపాధి జెఇ కుమారి, టెక్నికల్ అసిస్టెంట్ ఎం.సునీత తెలిపారు. శనివారం ఆమె పనులను పరిశీలించారు. రెండు వర్కులు గాను 155 మంది కూలీలు కాలువ పనులు చేపట్టినట్టు తెలిపారు. వారి వెంట గొడె బాల కరణం, బూరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్ ఉన్నారు.

పంటతో పాటు పాడి అవసరం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

రైతుల ఆర్థికాభివద్ధికి పంటతో పాటు పాడి ఎంతో ముఖ్యమని ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి బుజ్జి అన్నారు. ఆయన శనివారం మండలంలోని లింగంపర్తి, సిరిపురం, పేరవరం, భద్రవరం, పెద్దనాపల్లి, ఎర్రవరం గ్రామాలలో ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న పశువుల నీటి తొట్టెల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు విశేష కృషి చేస్తోందన్నారు.కార్యక్రమంలో వైస్ ఎంపిపి చిక్కాల రాజరాజేశ్వరి, మాజీ జెడ్‌పిటిసి జ్యోతుల పెదబాబు, కూటమి నాయకులు పెంటకోట మోహన్, పలివెల వెంకటేష్, ఎంపిడిఒ కెవి.సత్యనారాయణ ఉన్నారు.

PASSPORT MISSING

I, Shaik Sharif, S/o Kalemastan Vali, Resident of D.No.3-88-1, Tadimalla, Nidadavole, W.G.Dist., Now E.G. District, AP., I have Lost my **Passport No: U3383446** on Date **08.04.2025.** Misplaced while Renovation of My Own Home, Shifting to another Rented Home in Tadimalla Village. So please issue a New Passport.

If any one found please inform to my **Mobile Number : 72859 20080.**

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 80/2023

Between:

Ramba Sanyasirao & another ***...Petitioners***

AND

Tatavarthi Surya Kumar & Others ***...Defendants***

D-4: Gadamsetty Mohana Siddeswara Swamy, S/o. Srinivasulu, Hindu, aged about 58 years, Business, R/o. D.No. 45-47-25, Ambedkar Nagar, Thadithota, Rajamahendravaram, E.G.Dist., ***...4th Defendant***

పై నెంబరు దావాలో 4వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 24-4-2025వ సం॥రం తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

డి.అప్పారావు, అడ్వకేట్

రాజమండ్రి రాజమహేంద్రవరం

తేది:12-4-25 సెల్: 9849713577